# ఆటా లక్ష్య సాధన కోసం అహరహం శ్రమ

'అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) తన లక్ష్యాన్ని సాధించడం కోసం అహరహం శ్రమిస్తోంది' అని ఆటా అధ్యక్షుడు మోహన్ మల్లంపేర్కొన్నారు. 9వ 'ఆటా' మహాసభల ప్రారంభాన్ని పురస్కరించుకుని బోర్డ్ ఆఫ్ డైరక్టర్లు, మహాసభ నిర్వాహకుల తరపున విచ్చేసిన అతిథులకు ఆయన ఓ సందేశాన్నిచ్చారు. 'ఈ మహాసభలకు విచ్చేసిన మీకందరికీ సాదర స్వాగతం చెప్పే అవకాశం నాకు లభించడం అదృష్టంగా భావిస్తున్నాను. లాభాపేక్షను పక్కన బెట్టి, తెలుగు గడ్డపై ఉన్న మనవారికి సేవ చేయాలనే సదుద్దేశంతో 1990లో చికాగో దగ్గర ఉన్న ఇలినాయిస్ నపెర్‌విల్లేలో 'ఆటా'ను స్థాపించాం. గ్రాండ్ పేట్రన్, ప్రేటన్, లైఫ్ మెంబర్ షిప్ పేరిట ఇందులో మూడు రకాలైన సభ్యత్వాలను ప్రవేశ పెట్టడం జరిగింది. అలాగే 'అమెరికా భారతి' అనే త్రైమాసిక పత్రికను ప్రారంభించి, సభ్యులందరికీ మెయిల్ చేస్తూ వస్తున్నాం.

తెలుగు జాతికి సేవ చేయాలనే ఉద్దేశంతో సంస్థ పలు కార్యక్రమాలను చేపట్టింది. ఈ నేపథ్యంలోనివే ఆటా రోజు, ఆటా వేడుకలు, ధార్మిక, అభివద్ధి పనులు, మహా సభ తదితర కార్యక్రమాలు. ఇందులో భాగంగా 1. హైస్కూల్, కాలేజ్ స్థాయిలోనే హెచ్.ఐ.వి.-ఎయిడ్స్ నిరోధం పట్ల అవగాహన పెంచడం. 2. ఫ్లోరోసిస్‌ను నివారించడం. 3. ఒకవిద్యార్థికి 'విద్యా దానం' పేరిట చదువు చెప్పించడం వంటి వాటిని ఆంధ్రదేశంలో చేపట్టాం.

తెలుగు ప్రజలకు ప్రయోజనం చేకూర్చే నేపథ్యంగా రెండు సంవత్సరాలకొకసారి డిసెంబర్ నెలలో వివిధ సమావేశాలను ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్నాం. అలాగే తెలుగుభాషను అభివద్ధి చేసే క్రమంలో కథలు, పద్యాలు, వ్యాసాలలో వ్రాత పరీక్షలను నియమిత కాలంలో నిర్వహిస్తున్నాం. వీటితో పాటు లెక్కలేనన్ని ధార్మిక కార్యక్రమాలను సంస్థ సభ్యులు చేపట్టారు.

ఈ 9వ ఆటా ద్వైవార్షిక మహాసభలను జయప్రదం చేయడానికి వాలంటీర్లు గత ఏడాదిన్నరగా శ్రమిస్తున్నారు. 'ప్రవాస గీతం - నవ సంగీతం' స్ఫూర్తితో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో ఆర్టిస్టులను, వక్తలను ఎంపిక చేశాం. అలాగే యూత్ ప్రోగ్రామ్‌లను కూడా ప్రత్యేకంగా నిర్వహించాం. సమావేశాల అనంతరం మీరు సమయం తీసుకుని లాంగ్ బీచ్ చుట్టుపక్కల ఉన్న ఆకర్షణలను సందర్శించగలరని భావిస్తున్నాను.

దాతలు, మద్దతుదారుల నుంచి తగినంత ఆర్థిక సహాయం లేనిదే ఈ సభలను వైభవంగా నిర్వహించడం అసాధ్యం. వారికి ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. నిర్వాహకులకు, కార్యవర్గానికి, ఈ మహాసభను విజయవంతం చేయడానికి లెక్కలేనన్ని గంటలు పనిచేసిన వాలంటీర్లకు నా ప్రత్యేక కతజ్ఞతలు. లాంగ్ బీచ్‌లో మీరు సంతోషంగా గడుపుతారని ఆశిస్తూ, 9వ ఆటా మహాసభలకు విచ్చేసినందుకు మరొక్కసారి సాదర స్వాగతం' పలుకుతున్నట్లు మోహన్ మల్లం చెప్పారు.